## ఓటు హక్కును వినియోగించుకోవాలి


కోహీర్, అక్టోబర్ 20 : నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నిక ల్లో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం కోరింది. శుక్రవారం మండలంలోని గొటిగార్‌పల్లి గ్రామంలో ఓటు హక్కుపై వారు ప్రజలకు అవగాహన కల్పించారు. తాగిన మైకంలో ఓటు వేయొద్దని కళా బృందం సభ్యులు కోరారు. 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు సునీల్, రమేశ్, సంధ్య, మల్లేశ్, నవీన్, శంకర్ ఉన్నారు.



గొటిగార్‌పల్లిలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

రాయికోడ్, అక్టోబర్ 20: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బీఆర్ఎస్ యువ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌పాటిల్ అన్నారు. శుక్రవారం రాయికోడ్‌లో ఏర్పాటు చేసిన మండలస్థాయి యువ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు అంజి, మండల యువ నాయకులు నాగేంద్రపాటిల్, శివశంకర్, విష్ణు, ప్రకాశ్, అంజి, మలుపాటిల్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌పాటిల్

## గీతంలో ప్రపంచ కూచిపూడి దినోత్సవం

పటాన్‌చెరు, అక్టోబర్ 20: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్‌లో ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మాంజలి, జతిస్వరం ప్రదర్శనలతో కార్యక్రమం కొనసాగింది. కూచిపూడి చరిత్ర, సారంశం, ప్రాముఖ్యతను తెలియజేసే 10నిమిషాల డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్భవించిన కూచిపూడి నృత్య రూపానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని చలన చిత్రంలో వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. కూచిపూడి యొక్క గొప్పతనాన్ని అందరు గుర్తించి భావి తరాలకు ఈ నృత్యం అందజేయాల్సిన బాధ్యత నేటి తరానికి ఉందని పలువురు వక్తలు చెప్పారు. కూచిపూడి నృత్యకళారూపాన్ని ప్రచారం చేయడంలో గీతం డీమ్డ్ యునివర్సిటీ కృషి చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో నందిని, విదుషి, ఇందీవర, మధుమిత, ఆన్ మరియా, శృతి, స్పందన, యామిని, ఆదితి, మాన్విత, భావన, తేజస్వీ, తేజశ్రీ, ప్రణవ, పవిత్ర, పూజిత, మనోజ్ఞ, కవిష, భావ్య, హర్షిత, సుక్రితిలు నృత్య ప్రదర్శన ఇచ్చారు.



గీతంలో ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి



సమావేశానికి హాజరైన మైనార్టీ నాయకులు

# నిండు మనసుతో ఆశీర్వదించండి

- ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- గూడెం మహిపాల్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబర్ 20: ప్రజలను ఓటు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్‌కే ఉన్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్సీపురం డివిజన్‌లోని ఈద్గా సమీపంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా జాతీయ రహదారిపైన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి పూలమాల వేసి, అక్కడి నుంచి సమావేశం వద్దకు ర్యాలీగా వచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో హైదరాబాద్ అంటేనే కర్ఫ్యూలు, గొడవలు, బాంబ్‌బ్లాస్ట్‌లు గుర్తుకు వచ్చేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ప్రశాంతంగా బతుకుతున్నారని చెప్పారు. 20ఏండ్లు తాము కూడా కాంగ్రెస్‌లో పని చేశామని, అప్పుడు రూ. లక్ష నిధులు తీసుకురావాలంటే చెప్పులు అరిగేవన్నా రు. నేడు సీఎం కేసీఆర్ పాలనలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆలయాలు, చర్చిలు, మసీదులు, ఈద్గాలు, ఆషీర్‌ఖానాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం 24గంటలు నాణ్యమైన కరెంట్‌ను ఇస్తున్నదన్నారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో ఆడబిడ్డల వివాహాలు చేయడంతో పాటు ఆడబిడ్డ పుడితే రూ. 13 వేలు, అబ్బాయి పుడితే రూ. 12వేలతో పాటు కేసీఆర్‌కిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.

సీఎం కేసీఆర్‌ని మరోసారి ఆశీర్వదిస్తే ఆసరా పింఛన్లు రూ. 5వేలు, మహిళలకు ఆర్థిక సాయం కింద రూ. 3వేలు అందించడం జరుగుతుందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే సీఎం అభిమతమని చెప్పారు. ప్రజలు జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని చూసి గూడెం మహిపాల్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌ను మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ఐలేశ్, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, జమీల్, మోహన్‌రెడ్డి, పాపయ్యయాదవ్, మేరాజ్‌ఖాన్, సొహైల్, బేకుయాదయ్య, రాకేశ్, కృష్ణకాంత్, ముత్యం, సురేశ్, లల్లు, కుత్బుద్దీన్, చాంద్, గౌస్, మోయిన్, పాషా, రెహమత్, అబ్దుల, బాబా పాల్గొన్నారు.



ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

## చింతాప్రభాకర్‌కు ఆర్ఎంపీ, పీఎంపీల మద్దతు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి అర్బన్, అక్టోబర్ 20 : సంగారెడ్డి నియోజకవర్గంలోని ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతాప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మాకు సహాయ సహకారం అందిస్తున్నదని మా పూర్తి మద్దతు చింతాప్రభాకర్‌కు తెలుపుతున్నామని ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతాప్రభాకర్ సేవలు మరువ లేనివని, నియోజకవర్గంలో ఆయన ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం చింతాప్రభాకర్ మాట్లాడుతూ నా ఆరోగ్యం బాగా లేకున్నా నాకు మరోసారి సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారు. అందుకు మీ నిండు మనసుతో నన్ను ఆశీర్వాదించి మద్దతు తెలిపినందుకు ధన్యావాదలు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్‌గౌడ్, చక్రపాణి డాక్టర్ శ్రీహరి, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చింతాప్రభాకర్**


కొండాపూర్, అక్టోబర్ 20: మండలంలోని గుంతపల్లి గ్రామంలో శుక్రవారం చింతాప్రభాకర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ పండుగను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రాంచందయ్య, నాయకులు అనంత్‌రెడ్డి, మల్లాగౌడ్, ఇంద్రరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు

కోహీర్, అక్టోబర్ 20: మండలంలోని బడంపేట రాచన్నస్వామి ఆలయంతో పాటు పీచెర్యాగడి, దిగ్వాల్, గురుజువాడ, తదితర గ్రామాల్లో దేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపాల వద్ద కోలాట, భజనలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను చేశారు.

**శ్రీమహాలక్ష్మీ దేవిగా ముమ్మాదేవి**

రాయికోడ్, అక్టోబర్ 20 : రాయికోడ్‌లోని ముత్యాలవాడలో ఉన్న ముమ్మాదేవి ఆలయంలో నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మ న్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం మహలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.



రాయికోడ్ : మహలక్ష్మీదేవిగా అమ్మవారు..